


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 4 ఆగస్టు 2025 పేజీలు 10


### శిల్పారామంలో 11వ జాతీయ

## చేనేత దినోత్సవ వారోత్సవాలు

### ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




మాదాపూర్,మేజర్ న్యూస్ : 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన వారాంతపు వేడుకలను ఆదివారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 20 మంది చేతివృత్తి కళాకారులు ఇటీవల ఆస్ట్రేలియా, జర్మనీ, ఇటలీ మరియు యునైటెడ్ స్టేట్స్ వంటి దేశాల్లో నిర్వహించబడిన హస్తకళల ప్రదర్శనల్లో (ఎగ్జిబిషన్‌లలో) పాల్గొని మన రాష్ట్ర పారంపర్య కళలను అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించారు. ఇవి రాష్ట్రానికి గర్వకారణం మన్నారు.మన దేశంలో జీఐ (%+వశీస్త్రతీఘజూప్త్రఙఘ్రీ ×అఅఙఝ్ఙశీఅ%) గుర్తింపు పొందిన పోచంపల్లి ఇక్కత్, గద్వాల్, నారాయణపేట మరియు సిద్దిపేట చీరలు ఈ ప్రదర్శనల్లో ప్రాధాన్యతగా నిలిచాయి. ఈ హస్తకళలు తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వాన్ని చాటుతున్నాయని అన్నారు.

మిగతా 2లో

### తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్

## బూత్ స్థాయి నాయకుల సమావేశం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు స్వర్గీయ మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత గోపినాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్కు చెందిన బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా విచ్చేసారు. కేటీఆర్ మాట్లాడుతూ స్వర్గీయ మాగంటి గోపినాథ్ చేసిన సేవలు అపూర్వం. ఆ సేవలకు నివాళిగా మళ్లీ జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరవేయాలన్నారు.

### ఎలివేటెడ్ కారిడార్ పనులను

## పరిశీలించిన మంత్రి

- చింతల్ కుంట నుంచి హయత్‌నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డక్కర్ ఫ్లై ఓవర్
- **650** కోట్ల వ్యయంతో నిర్మించనున్న కారిడార్‌లో క్రింద రోడ్డు, మధ్యలో హైవే, పైన మెట్రో

: మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్‌కుంట నుంచి హయత్‌నగర్ రేడియో స్టేషన్ వరకు డబుల్ డక్కర్ రోడ్డు నిర్మాణానికి కషి చేస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. చింతల్‌కుంట నుండి అంబర్‌పేట్ వరకు నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్ పనులను వనస్థలిపురం జంక్షన్ వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇబ్రాహింపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ ధర్మారెడ్డిలతో కలిసి పరిశీలించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వర మ్మ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న

మిగతా 2లో

## సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రేషన్ షాప్, అంగన్ వాడి సెంటర్ ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించామన్నారు. అంతేకాక నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com

సోమవారం
4 ఆగస్టు 2025

# శిల్పారామంలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వారోత్సవాలు





**మొదటి పేజి తరువాయి** :తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ హస్తకళల కేంద్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం విస్తృతంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు.మన సంప్రదాయ హస్తకళలను ప్రోత్సహించడం ద్వారా, కళాకారులకు తగిన గుర్తింపు లభించడంతో పాటు, వారి కుటుంబాలకు ఆర్థిక స్థిరత మరియు మంచి భవిష్యత్తు లభించే అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తెలంగాణ హస్తకళ ఉత్పత్తులను ప్రోత్సహించి, మన వారసత్వాన్ని నిలుపుకోవడంలో భాగస్వాములవ్వాలని కోరుతున్నానని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం జి. కిషన్ రావు, ఐఏఎస్, నిఫ్ట్ డైరెక్టర్ మాలినిలు పాల్గొని చేనేత అవార్డ్స్ వచ్చిన వారిని సత్కరించారు. అనంతరం చేనేత కళాకారులకి సర్టిఫికెట్స్ ప్రధానం చేసారు.

# తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బూత్ స్థాయి నాయకుల సమావేశం



**మొదటి పేజి తరువాయి** :ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించండి. కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో విసిగిపోయిన అన్ని వర్గాలను మనతో కలుపుకొని జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయాన్ని సాధించాలి, అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు



హాజరయ్యారు: మాజీ హోమ్ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు షైక్ అబ్దుల్లా సోహైల్, ఆజం అలీ ఖాన్, కార్పొరేటర్లు రాజ్ కుమార్ పాటేల్ (యూసఫ్ గూడా), దేదీప్యా రావు (వెంగల్ రావు నగర్), వెంకటేష్ (జూబ్లీహిల్స్) డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిరువ్యాపారులపై చేసిన దౌర్జనానికి వెతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పేద ప్రజలు, చిరువ్యాపారులపై చేసిన దౌర్జనానికి వెతిరేకంగా ప్రగతి నగర్ ఏనుగు బొమ్మల చౌరస్తా వద్ద ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, చిరువ్యాపారాలపై మున్సిపల్ అధికారులు చేసిన దౌర్జన్యని సిపిఐ పార్టీగా పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఒక వైపు రత్నదీప్, మోర్ లాంటి సూపర్ మార్కెట్లు రోడ్డుపై అడ్డంగా బైక్లు, కార్లు పెట్టిన, వైన్స్ షాప్ల ముందు బైక్లు పెట్టి రోడ్డుకు అడ్డంగా పెట్టిన మున్సిపల్ అధికారులు పట్టించుకోరు కానీ పేద ప్రజలు, చిరువ్యాపారాలు చెట్టు చాటున ఒకబండి పెట్టుకొని పండ్లు, పువ్వులు అమ్ముకుంటే వారి పై దౌర్జన్యం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ గృహ కల్ప నుండి రాజధాని స్కూల్ కి వెళ్లే దారిలో సర్వే నెంబర్- 90, 94 కొత్తగా రోడ్డును ఆక్రమించు కామర్షల్ షాపులు



వేశారని మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన అటు వైపు చూడటం లేదని అన్నారు. చిరువ్యాపారులపై అడలను వెంటనే ఆపాలని లేని పక్షంలో చిరువ్యాపారులని ఐక్యం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, ఇమ్రాన్, పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి



**కూన శ్రీశైలం గౌడ్**

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్, దేవభూమి నగర్, పి పి నగర్, చిత్తర్మ దేవి నగర్, నిజాంపేట్ లోని పలు కాలనీవాసులు కలిసి తమ కాలనిలలో గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్, దేవభూమి నగర్, పి పి నగర్, చిత్తర్మ దేవి నగర్, నిజాంపేట్ లోని పలు కాలనీవాసుల డ్రైనేజీ, రోడ్ల సమస్యను అతిత్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**మొదటి పేజి తరువాయి** :డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద రానున్న రోజుల్లో కూడా అన్ని రకాల వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి 5వ బ్లాక్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫర్జానా సలీమ్, 4వ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకట్ రావు, 2వ బ్లాక్ ప్రెసిడెంట్ లజరాస్, జనరల్ సెక్రట్రిస్ రమేష్, షైక్ రఫీ, రాజు, ట్రెజరర్ సలీమ్, చిచ్చా, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గంట రాము, ప్రభాకర్, నాగరాజు, సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ హానీఫ్ భాయ్, నర్సింగ రావు, జాయింట్ సెక్రటరీ పఠాన్ బషీర్ బాషా, డి.రవి, గంగ, తాబాస్మా, యోగి బాబు, ఆర్గనైజర్స్, అనిల్, ఫిరోజ్, ఖాదిర్, హైమ్రద్, వెంకట రమణ, రవి, వినయ్, సలహాదారులు ఎస్.కృష్ణ, తయ్యాబ్ భాయ్, నర్సింహా గౌడ్, సర్దార్ భాయ్, జంగిర్ భి తదితరులు పాల్గొన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ పనులను పరిశీలించిన మంత్రి

**మొదటి పేజి తరువాయి** : సమస్యలను పరిష్కరించేందుకు ఈ కారిడార్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం వేగవంతంగా కొనసాగిస్తుందన్నారు. త్వరలోనే పనులను పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులో తేవడంపై చర్యలు తీసుకుంటామన్నారు. సుమారు 650 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఈ కారిడార్ క్రింద రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి పైన మెట్రో వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వివరించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి గడ్కరిని ఈనెల 6న క లువనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా ఎంపిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో రోడ్ల అభివద్ధి కోసం కషి చేశానని పేర్కొన్నారు. ఈ కారిడార్‌వలన స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందరికి ఉపయోగపడేలా ఎప్పటికపుడు పనులను పరిశీలిస్తు, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. బిసిలకు రావాల్సిన న్యాయమైన వాటా వారికే రావాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వం విధానమన్నారు. రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ నెల రోజుల క్రితమే స్థానిక కాలనీ వాసులు వంద మందితోకలిసి మంత్రి ని కలిశామన్నారు. జనాభా తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో రద్దీ నియంత్రణ కోసం వెహికల్ అండర్ పాస్‌లకు బదులుగా ఫ్లై ఓవర్ లు ఎంతో అవసరమని, స్తానిక ప్రజలకు ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు, కాలనీవాసులు సులభంగా రోడ్లు దాటేలా ఫ్లై ఓవర్ లు నిర్మించాలని వినతి పత్రం అందజేశామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని, ఎప్పటికపుడు పరిశీలిస్తు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులతో పాటు లింగోజిగూడ కార్పోరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోచబోయిన క్రి ష్ణ యాదవ్, కూరెళ్ల వేములయ్యగౌడ్, సోలిపురం వెంకట్‌రాంరెడ్డి, సంరెడ్డి భుజంగరెడ్డి, కాలనీల వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం చేతుల మీదుగా బ్యాంక్వెట్స్ కేటరర్స్ ప్రారంభం





కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి మెయిన్ రోడ్డు రత్నదీప్ సూపర్ మార్కెట్ బిల్డింగ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నిరూస బ్యాంక్వెట్స్ %c% కేటరర్స్ ను ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకెట్ హాల్ లను ఏర్పాటు చేయడం ద్వారా శుభకార్యాలు నిర్వహించుకునే వారికి నిరూస బ్యాంక్వెట్ హాల్ అనువుగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని శేరిలింగంపల్లి ప్రజలు, చుట్టూ ప్రక్క ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు నూకల సందీప్, గోపాల్ యాదవ్, సయ్యద్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# శివ శివాని డిగ్రీ కళాశాలలో ఘనంగా సమవర్తన 2025

## 700 మందికి పైగా పట్టభద్రులకు పట్టా అందచేసిన ప్రొ. వి. బాలకిష్ట రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: శివ శివాని డిగ్రీ కళాశాల 2022%-%2025 బ్యాచ్ కాన్వొకేషన్ సమవర్తన 2025ను నేడు కళాశాల ప్రాంగణ సమీపంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా 700 మందికి పైగా విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకొని పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా శివ శివాని గ్రూప్ బ్లూ సఫైర్ జూబిలీ (65 ఏళ్లు) వేడుకలకు కూడా శ్రీకారం చుట్టింది.కార్యక్రమం దీపప్రజ్వలన, విద్యార్థులచే గీతాలాపనల తో ప్రారంభమైంది. ప్రధాన అతిథి ప్రొ. వి. బాలకిష్ట రెడ్డి, తెలంగాణా ఉన్నత విద్యా మండలి గౌరవాధ్యక్షులు పట్టభద్రులను అభినందిస్తూ నిరంతర విద్య, నిజాయితీ, మరియు ఆవిష్కరణ ప్రాధాన్యాన్ని ప్రస్తావించారు. అలాగే యువత ఒక ప్రగతిశీల, సమగ్ర భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలన్నది ఆయన సందేశం. శివ శివాని విద్యాసంస్థల లిఅధ్యక్షురాలు %ః% ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎస్. ఆర్తి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాన్వొకేషన్ మీ కృషి, సహనం,

ఇది భవిష్యత్తు అవకాశాలకై ఒక ప్రస్థాన బిందువు. శివ శివానిలో విద్య అనేది కేవలం జ్ఞాన ప్రసారం కాదు, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే సాధనం అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మమతా వార్షిక నివేదిక సమర్పించి, విద్యార్థులు విద్యా ప్రతిభతో పాటు సహపాఠ్య మరియు సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నందుకు అభినందించారు. కళాశాల సమగ్ర విద్య, విలువల ఆధారిత అభ్యాసం, మరియు నైపుణ్యాభివృద్ధి పట్ల కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. బి.కాం, బి.బి.ఏ, బి.ఎస్సి, మరియు బి.ఏ విభాగాల్లో పట్టాలు ప్రదానం చేయబడ్డాయి. విద్యా ప్రథములు, క్రీడా విజేతలు, మరియు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో విశేష కృషి చేసిన వారికి ప్రత్యేక సత్కారాలు అందజేశారు. కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, మరియు శుభాకాంక్షకులు విస్తృతంగా హాజరయ్యారు. సమవర్తన 2025 హృదయపూర్వక ధన్యవాదములతో మరియు పట్టభద్రుల విలువలు, దృష్టిని పాటించే ప్రతిజ్ఞతో ముగిసింది.

## తనను మోసగించిన వారిమీద ఛీటింగ్ కేసు నమోదు చేయాలని హుస్సేనీఆలం పోలీసులను ఆశ్రయించిన మనోజ్‌కుమార్ అగర్వాల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తనవద్ద రూ. 18లక్షలమేరకు బియ్యం తీసుకుని,అట్టి డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే,తనపైనే పోలీసులకు తప్పుడు ఫిర్యాదుచేసి,తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని,వారిమీద ఛీటింగ్ కేసు నమోదు చేసి,తనకు తగిన న్యాయం చేయాలంటూ ఆదివారం రైస్‌మిల్ యాజమాని మనోజ్‌కుమార్ అగర్వాల్ హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి తన గోడును వెళ్ళదీసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేశానని,వారికి డబ్బులు చెల్లించవల్సి ఉందని,తనకు బాకీ ఉన్న బియ్యం డబ్బులను అనిల్ శర్మ,అతని భార్య రీనా శర్మ,అతని కుమారుడు ప్రేమ్‌శర్మలు ఇవ్వకపోతే,ఇక్కడే విషం తాగి ఆత్మహత్యకు పాల్పడుతానని,అందుకు వారే బాధ్యులవుతారని ఆయన రోధించాడు. త్వరలో తాను నగర సి.పి.ని,సౌత్ జోన్ డి.సి.పి.నికల్సి తనకు జరిగిన అన్యాయం గురించి కల్సి వివరిస్తానని ఆయన చెప్పారు.

## మాచిరాజు బాల సాహిత్య పురస్కారాలు ప్రధానం



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బాల సాహిత్య పరిషత్, మాచిరాజు బాల సాహిత్య పీఠం సంయుక్త ఆధ్వర్యంలో చందమామ రచయిత తల్లిదండ్రులు మాచిరాజు సీతారామయ్య, రత్న మాచి దంపతుల పేరిట ఏర్పాటు చేసిన స్మారక బాల సాహిత్య పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. పత్తిపాక మోహన్ పాల్గొని ప్రముఖ రచయితలు బూర్లె నాగేశ్వర రావు, ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మికి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాచిరాజు సాహిత్య రంగానికి చేసిన సేవలను కొనియాడారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. చొక్కాపు వెంకటరమణ సభకు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో చంద్ర ప్రతాప్, శ్రీనివాస కుమార్, పైడిమర్రి రామకృష్ణ పాల్గొని అభినందనలు తెలిపారు . అనంతరం మాచిరాజు కామేశ్వరరావు రచించిన చందమామ కథలు, ఉండ్రాళ్ళ రాజేశం రచించిన బాల కథాచంద్రిక బాలల కథ పుస్తకాలను ఆవిష్కరించారు.

# రెవెన్యూ శాఖలో జోన్-6 పరిధిలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు నాయబ్ తహసిల్దార్‌గా పదోన్నతి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెవెన్యూ శాఖలో జోన్-6 పరిధిలో విధులు నిర్వహిస్తున్న 19 మంది సీనియర్ అసిస్టెంట్లకు నాయబ్ తహసిల్దార్లుగా రెగ్యూలర్ పోస్టింగ్‌కింద పదోన్నతిని కల్పించడమేగాక,మరో ఏడుగురిని ఫారిన్ సర్వీస్ కింద వారికికూడ నాయబ్ తహసిల్దార్‌గా పదోన్నతిని కల్పిస్తూ సి.సి.ఎల్.ఏ. లోకేష్‌కుమార్ తగిన ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన నూతన నాయబ్ తహసిల్దార్లకు జోన్-6 పరిధిలోని జిల్లాలను కేటాయించి, జైనింగ్ రిపోర్టు ఇవ్వాలంటూ ఉత్తర్వులో పేర్కొన్నారు. నాయబ్ తహసిల్దార్‌గా పదోన్నతి పొందిన వారిలో మేడ్చల్ మల్కాజిగిరిలో విధులు నిర్వహిస్తున్న కోలా శ్రీశైలంను,రంగారెడ్డి జిల్లాకు, వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కె. విజయలక్ష్మిని వికారాబాద్ జిల్లాలోనే కేటాయించారు. సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న షేఖ్ మహ్మద్ అజ్హరుద్దీన్‌ను హైదరాబాద్ జిల్లాకు,రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న షేక్ అయూబ్‌ను హైదరాబాద్ జిల్లాకు,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న బి. దయాకర్‌రావును హైదరాబాద్ జిల్లాకు,వికారాబాద్ జిల్లాలో విదులు నిర్వహిస్తున్న పి.వి.ఎల్. కిరణ్ కుమార్‌ను,రంగారెడ్డి జిల్లాకు,హైదరాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న బి. కిశోర్‌కుమార్‌ను రంగారెడ్డి జిల్లాకు కేటాయించారు.సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోతురాజు నరేష్‌ను సంగారెడ్డి జిల్లానే కేటాయించారు. హైదరాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ నాయక్ ధీరావత్‌ను,హైదరాబాద్ జిల్లాలోనే,హైదరాబాద్ జిల్లాలోనే విధులు నిర్వహిస్తున్న తలారి శేఖర్‌ను,సంగారెడ్డి జిల్లాకు,రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వడ్ల శివకుమార్‌ను,వికారాబాద్ జిల్లాకు,రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎన్.ఈ. భాగ్యలక్ష్మిని,హైదరాబాద్ జిల్లాకు,రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పబ్బు మంజులను,హైదరాబాద్ జిల్లాకు,వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న టి.సిహెచ్. సింరీన్ శపాలీని,వికారాబాద్ జిల్లాలోనే,వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జె. హరీషాను,హైదరాబాద్ జిల్లాకు,సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న వల్లూరి సురేష్‌ను,హైదరాబాద్ జిల్లాకు,వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జె.ప్రదీప్‌కుమార్‌ను,హైదరాబాద్ జిల్లాకు,రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఎం. శ్రీనివాస్‌రెడ్డిని,హైదరాబాద్ జిల్లాకు,సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న బి. ఈశ్వర్‌ను,సంగారెడ్డి జిల్లాలోనే కేటాయించారు. అదేవిధంగా ఫారిన్ సర్వీస్ విధుల్లో భాగంగా తాలీమ్‌కింద విధులు నిర్వహిస్తున్న పసుపుల పావనీ,పి. నివేదితలను,జి.హెచ్.ఎం.సి.లో విధులు నిర్వహిస్తున్న ఆయిషా బేగం,మహ్మద్ ఏజాజ్,బుచ్చనోల రఘునాథ్‌రెడ్డి,రేవల్లి శిల్పా, ఏ.సుధీర్‌లకుకూడ నాయబ్ తహసిల్దార్‌గా పదోన్నతిని కల్పించారు.

# ఆమ్మో... కా (కీ)ళ్ల నొప్పి...

- పెరుగుతున్న కీళ్లు, ఎముకల బాధితులు
- గ్రేటర్ వ్యాప్తంగా 15 లక్షల మందికి పైగా కీళ్ల సమస్యలు
- అధిక సమయం కూర్చుని పనిచేయడమే, వ్యాయమం చేయకపోవడమూ కారణం
- నేడు జాతీయ ఎముకలు, కీళ్ల దినోత్సవం

సిటీబ్యూరో, ఆగస్టు 3: ఈ సృష్టిలో ప్రతి జీవి కదలికకు ఎముకలు, కీళ్లు ఎంతో ముఖ్యం. ఒక చోట నుంచి మరో చోటుకు సంచరించాలంటే ఇవి ఎంతో ప్రధానం. అందులో మనిషి లాంటి జీవికి మరింత ముఖ్యం. జీవనశైలి కారణంగా ప్రస్తుతం మనిషి ఎముకలు, కీళ్లకు జబ్బు చేసింది. అధిక శాతం ఉన్న చోట నుంచి కదలకుండా డబ్బు సంపాదిస్తూ ఇదే సమయంలో రోగాలు కూడా ఆర్జిస్తున్నారు. కదలకుండా పనులు చేయడం వల్ల ఎముకలు, కీళ్లలో శక్తి తగ్గిపోతోంది. ఫలితంగా ఎముకలు, కీళ్ల వ్యాధులున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ వ్యాధులపై అవగాహన తీసుకురావడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 4వ తేదీన జాతీయ ఎముకలు, కీళ్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.
గ్రేటర్ వ్యాప్తంగా మోకాలి నొప్పులు (ఆస్టియో ఆర్థరైటిస్), కీళ్లవాతం(రుమటాయిడ్ ఆర్థరై టిస్)తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గతంలో జనాభాలో 4 శాతం ఉన్న వీరి సం ఖ్య ఇప్పుడు 6 శాతానికి చేరుకుంది. అంటే గ్రేటర్



వ్యాప్తంగా ప్రస్తుతం 15 లక్షల మందికి పైగా కీళ్లజబ్బులతో బాధపడు తున్నట్లు వైద్యుల అంచనా. ఆసుపత్రుల్లో బీపీ, షుగర్ తర్వాత నొప్పులు, కాల్షియం మాత్రమే ఎక్కువగా వాడుతున్నట్లు అంచనా. శారీరక శ్రమ తగ్గిపోవడం, పోషకాహారం లోపించడం, జంక్ఫుడ్, ఫాస్టుఫుడ్ తినడం వంటి కారణాలతో కీళ్ల జబ్బులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఒకప్పుడు
60 ఏళ్లు దాటిన వారిలో కీళ్ల సమస్య ఏర్పడేది. ఇప్పుడు పాతికేళ్ల వయస్సు నుంచే మోకాళ్లు, కీళ్లనొప్పులతో బాధపడే వారి సంఖ్య పెరిగింది. ఈ నొప్పులు
తగ్గించుకునేందుకు గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లోని మురికివాడల్లో అధిక శాతం ఆర్ఎంపీలు, నకిలీ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. మరికొందరు నేరుగా
మందుల దుకాణాలకు వెళ్లి నొప్పుల మాత్రలు కొని వాడుతున్నారు. దీర్ఘకాలం ఈ మాత్రలు వాడటం వల్ల ఎక్కువ శాతం కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారు.

ఇదే సమయంలో కీళ్లనొప్పులు తగ్గిస్తామని, కీళ్లలో గుజ్జు పెంచే మందులు ఇస్తామంటూ నకిలీ ఆయుర్వేద మందుల మాయగాళు వాడవాడన తిరుగుతూ ప్రజలను
బురిడీ కొట్టిస్తున్నారు. ఇటీవల కాలంలో అల్లోపతిలోనూ కీళ్ల, కాళ్లనొప్పులపై కొంత మంది వైద్యులు ప్రయోగాలు చేస్తున్నారు. అన్ని రకాల ప్రయోగాలు చేసి చివరకు కీళ్ల మార్పిడి చేయించుకుంటున్నారు.

ఆస్టియో ఆర్థరైటిస్...

కీళ్లు బలహీనపడటం, అరుగుదల కారణంగా ఆస్టియో ఆర్థరైటిస్ (మోకాలునొప్పి) వస్తుంది. కీళ్లలో ఉండే కార్టిలేజ్ అనే మృదువైన కుషన్ లాంటి పదార్థం దెబ్బతి నడం వల్ల కీళ్ల మధ్యలో ఉండే ఖాళీ స్థలం తగ్గి ఎము కలు ఒకదానితో ఒకటి రాసుకుంటాయి. ఈ క్రమంలో మోకాలులో నొప్పి, బిగుసుకుపోవడం వంటి లక్ష ణాలు కనిపిస్తాయి. 40 ఏళ్లు పైబడిన వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కొందరిలో వంశపా రంపర్యంగా, మరికొందరిలో ఎక్కువ బరువులు మోసేవారిలో ఈ సమస్య వస్తుంది.

రుమటాయిడ్ ఆర్థరైటిస్...

ఇది దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరంలోని వ్యాధి నిరోధక వ్యవస్థ వ్యతిరేక దిశలో పనిచేయడం వల్ల ఇది సంభవిస్తుంది. దీనివల్ల కీళ్లలో నొప్పి, వాపు, బిగువును కలుగజేస్తుంది. ఒకే సమయంలో శరీరం రెండువైపులా సమంగా కీళ్లనొప్పి కలుగుతుంది. కొన్ని వారాల్లో ఇది వృద్ధి చెందవచ్చు. మీ కీళ్లను నాశనం చేయడం ప్రారంభిస్తుంది. ఇది సాదారణం గా చెయ్యి, పాదం, మణికట్టు, మోచేయి, చీలమం డలంలోని చిన్న కీళ్లను ప్రభావితం చేస్తుంది. దీనికి స్త్రీ, పురుష అన్న బేదం లేదు. అయితే పురుషులతో పోలిస్తే స్త్రీలలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. చికిత్స చేయకపోతే శాశ్వతంగా కీళ్లకు హాని కలుగజేస్తుంది. **– చింతపల్లి వెంకట నర్సింహారెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ , హైదరాబాద్**

**IN THE COURT OF THE HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR**
**O.S.NO. 563 OF 2025**

**Between:**
1. Smt. Jilla Bharathamma D/o. Late Pullaiah, W/o Jilla Narsimhlu Aged about 63 Yrs, Occ: House wife, R/o.H.No.7-147, Sai Prabhu Homes, Badangpet, Balapur Mandal, Ranga Reddy District-500058. Aadhar No.XXXX XXXX 7374.
2. Sri. Gunda Srinivas S/o. Late Gunda Pullaiah, Aged about 53 Yrs, Occ: Business, R/o.H.No.2-3-649, Vani Nagar, Amberpet, Hyderaba, 500013. Aadhar No.XXXX XXXX 9781.
3. Sri. Gunda Veera Chandram S/o. Late Gunda Pullaiah, Aged about 52 Yrs, Occ: Business, R/o.H.No.16-2-836//73/A, Near Shishu mandir, Madhava Nagar Colony, Saidabad, Hyderabad- 500059. Aadhar No.XXXX XXXX 4738.
4. Sri. Guru Murthy S/o. Late Gunda Pullaiah, Aged about 50 Yrs,, Occ: Business, R/o.H.No.17-1-473/24/A, Krishna nagar Colony, Saidabad, Hyderabad-500059. Aadhar No. XXXX XXXX 0681.

**...Plaintiffs**

**AND**

1. The Tahasildar, Balapur Mandal, RangaReddy District, T.G.
2. All Concerned. **...Defendants.**

**To,**
All Concerned

Please take notice that above named Plaintiff filed the above case for Declaration to declare the plaintiffs are the only legal heir of deceased Late Gunda PULLAIAH WHO DIED ON 29-02-2002. Hence, anybody have any objection to appear in the said court either in person or by advocate on 20-08-2025 at 10-30 AM for filing any objections from any one and if no objections are received from any one the matter will be decided on merits as per law.

**(By order of the court)**
Sd/-., **(Balakrishna Uppunanthala)**
Advocate
Plot No.6.Road No.8
Madhura Nagar Colony,
B N Reddy Nagar, Hyderabad - 58.
**Cell: 9177952356.**

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి

## మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



మియాపూర్,మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి ఇంచార్జి రవి కుమార్ యాదవ్ అన్నారు. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ లో బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇండ్ల నిర్మాణం, రైతులకు ఆర్థిక సహాయాల గురించి అంతేకాకుండా రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరా మెరుగుదల, రైల్వే అభివృద్ధి , అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా , ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి ,బేటి బచావో బేటి పడావో , సుకన్య సమృద్ధి యోజన ,ఆయుష్మాన్ భారత్ వంటి మౌలికంగా సదుపా యాల గురించి ప్రజలందరూ అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కార్యకర్తలు , నాయకులను కోరుతున్నానని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కావున రాష్ట్ర పార్టీ సూచన మేరకు ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ లలో అమ్మ పేరుతో చెట్టు నాటి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, బుచ్చిరెడ్డి, నాగులు గౌడ్, మణి భూషణ్, లక్ష్మణ్, పట్టాభిరామ్, గణేష్, మనోహర్, చందు, రఘు, శివారెడ్డి ,శ్రీనివాస్, సురేష్, ప్రభాకర్ రెడ్డమ్మ సుగుణ మొదలగు వారు పాల్గొన్నారు.

## నార్కొటిక్ గంజాయిని అమ్ముతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ నార్త్‌జోన్ టీమ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టాస్క్‌ఫోర్స్ నార్త్ జోన్ టీమ్ పోలీసులు నార్కొటిక్ గంజాయిని అమ్ముతున్న ఐదుగురు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి సుమారు మూడు లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....మహరాష్ట్ర చంద్రపూర్‌లోని దర్గా వార్డు సమస్‌కల్ ప్రాంతానికి చెందిన మహ్మద్ షరీక్ జలీల్ ఖురేషి (35),బోయిన్‌పల్లికి చెందిన లవ్ ప్రీత్ సింగ్ (28),చందనా జస్వత్ (24),న్యూ బోయిన్‌పల్లికి చెందిన ఎలసాని హరీష్ (27),సంగీ శరత్ (35)లుకల్సి పరారీలోఉన్న చంద్రాపూర్‌కు చెందిన గంజాయిని సరఫరా చేసే ప్రధాన నిందితుడు ముజీన్‌తోకల్సి నార్కొటిక్ గంజాయిని గుట్టుచప్పుడు కాకుండా చంద్రాపూర్‌నుంచి నగరానికి తీసుకువచ్చి, తమకు తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, తమ పోలీసులు ప్రత్యేకంగా కార్ఖానా పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి, ఐదుగురు నిందితులను అదుపులోకి



తీసుకుని,వారివద్దనుంచి కిలోన్నర గంజాయిని,ఐదు సెల్‌ఫోన్లను,ఓ కారును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి. రాఘువేందర్,కార్ఖానా ఇన్‌స్పెక్టర్ వి.రామకృష్ణ,ఎస్.ఐ.లు సాయినాత్‌రెడ్డి,ఎన్. లఖన్‌రాజ్,ఎం.రాము సిబ్బంది పాల్గొన్నారు.

## నార్త్ అమెరికా తెలుగు సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన మందడి శ్రీహరి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మందడి శ్రీహరిని ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా కట్టమూరు గ్రామానికి చెందిన మందడి శ్రీహరి ఇండియాలోనే ఉన్నత విద్య అభ్యసించి అమెరికాలోని న్యూ జెర్సీలో స్థిరపడ్డారు. అమెరికాలో తెలుగువారి అభ్యున్నతి కోసం తెలుగు సంఘాలు, ఎన్నారై టిడిపి కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించి విశిష్టమైన సేవలు అందించారు. అక్కడి వారి ఆదరాభిమానాలతో ఎన్ ఏ టి ఎస్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారి స్వదేశీ పర్యటనలో భాగంగా ఆదివారం హైదరాబాద్ విచ్చేశారు ఈ సందర్భంగా వారికి కెపిహెచ్బి కాలనీలో అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు గణేశుని అజయ్ కుమార్, మందడి వరప్రసాద్ రావు, గురు ప్రసాద్, హైదరాబాదులో స్థిరపడిన కట్టమూరు గ్రామానికి చెందిన వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా శ్రావణమాస బోనాల ఉత్సవాలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా శ్రావణ మాసం బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం, శ్రీ మహంకాళి తల్లి దేవాలయం లో,హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారంలో గల శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే గాంధీ,ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,బాలింగ్ గౌతమ్ గౌడ్ లు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మేడ సంజీవ మాదిగ అధ్వారంలో ఆసరా పెన్షన్ దారులతో సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బులాపూర్ నియోజకవర్గం బాచుపల్లి మండల్, సాయి నగర్ లో మేడ సంజీవ మాదిగ అధ్వారంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఇతర ఆసరా పెన్షన్ దారులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆగస్టు 13 న హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, కో-ఇంచార్జ్ మునిరాతి అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో విహెచ్పిఎస్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరుగు మహాగర్జనను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు బాలనగర్ మండల్ ఇంచార్జ్ రాసమల్ల యాదగిరి మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి కూకట్పల్లి మండల్ ఇంచార్జ్ సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, డేవిడ్, వెంకటయ్య, కృష్ణయ్య, రాజవర్ధన్ రెడ్డి, యూసఫ్, మణెమ్మ, ఎల్లమ్మ, లక్ష్మి, సోమయ్య, సుబ్బారాయుడు, రామయ్య వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 ప్రభుత్వం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు తన ఎన్నికల మేనిఫెస్టో లో 420 వాగ్దానాలను ఇవ్వడం ద్వారా తన ఉద్దేశ్యాన్ని స్పష్టం చేసుకుందని ఆన్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ స్పష్టం చేశారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణా రాష్ట్ర కార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశం లో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధిఖార ప్రతినిధి ప్రియాంక కక్కర్, రాష్ట్ర కాన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, బుర్రా రాములు గౌడ్, విజయ్ మల్లంగి లతో కలిసి మాట్లాడారు. అరవింద్ కేజ్రీవాల్ మాత్రమే హామీలు ఇస్తాడు, ఇతరులు ఆయనను కాపీ చేస్తారు అన్నారు. కేజ్రీవాల్ మాదిరిగా కాకుండా, రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ భారాన్ని రాష్ట్రంలోని పురుషులు మరియు విద్యార్థులపై బస్ పాస్‌ల కోసం 40 రెట్లు ఎక్కువ చెల్లిస్తున్నారు తెలిపారు.రేవంత్ రెడ్డికి ప్రతి నెలా 6000 యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుంది, కానీ తాను హామీ ఇచ్చినట్లుగా అన్ని ఇళ్లకు 200 యూనిట్లు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగ పుస్తకంతో తిరుగుతుంటే, రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాడు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చట్టానికి భయపడకుండా కాంగ్రెస్ చేరమని బహిరంగంగా అడగడం హాస్యాస్పదంగా ఉందని ప్రియాంక కక్కర్ విమర్శించారు. కల్యాణ లక్ష్మి పథకంలో 10 గ్రాముల బంగారం , కళ్యాణ్ లక్ష్మి పథకాన్ని సైతం అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నాడని చెప్పారు.ఢిల్లీలో బిజెపి చేసినట్లుగా రేవంత్ రెడ్డి అనేక తప్పుడు వాగ్దానాలు ఇచ్చాడని అన్నారు.రేవంత్ రెడ్డిది ఆర్ఎస్ఎస్ నేపథ్యం కావడంతో బిజెపి సిద్ధాంతాలను అనుసరిస్తారనీ ప్రియాంక కక్కర్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫ్రెండ్ షిప్ డే వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం మల్కాజిగిరి

### ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి ఇమామే జమీన్ దట్టి కట్టిన యువకులు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్వాల్ వంశీ ముదిరాజ్, ఉస్మాన్ ఆధ్వర్యంలో మౌలాలికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యేను కలిసి ఇమామే జమీన్ దట్టి, ఫ్రెండ్షిప్ బాండ్ కట్టి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో డ్రైనేజ్ ఓవర్ ఫ్లో సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, సయ్యద్ జుబేర్, రెహమత్, మునీర్, ఇర్ఫాన్, ఇషా, జియా, తెమ్ము బాల, పృధ్వి, హారున్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం

- చేయి చేయి కలుపుతూ చెత్త రహిత డివిజన్ గా మారుద్దాం
- ప్రాంతం అభివృద్ధి జరగాలంటే సీఎం రోడ్డు విస్తరణ జరగాల్సిందే
- లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ :కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి కోట్లాది రూపాయలు డివిజన్ కు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ న్యూ శివపురి కాలనీలో 47 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ,15 లక్షలతో 200 మీటర్ డ్రైనేజీ పైప్లైన్ మార్పిడి పనులను కాలనీ వాసులతో కలిసి ఆదివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి కోట్లాది రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ నిర్మాణ పనులు వర్ధనీటి కాల్వ పనులు వివిధ కాలనీలలో సి సి రోడ్డు నిర్మాణ పనులు నూతనంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు వీధిలైట్లను వేయించడంతోపాటు అనేక సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సీఎం రోడ్డు విస్తరణకు ఆయా కాలనీలవాసులు సహకరించాలని కోరారు. ప్రధానంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సీఎం రోడ్డు విస్తరణ కావాల్సిందే అన్నారు. కాలనీవాసుల సహకారంతో అట్టి పనిని చేపట్టనున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో 1272 ఓట్ల మెజార్టీతో గెలిపించిన నాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గం సహకారంతో డివిజన్లో కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు . జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఏ సమస్య ఉన్న పార్టీలకు అతీతంగా తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీలు కానీ ఎన్నికల తర్వాత రాజకీయాలకు అతీతంగా అందరు కలిసికట్టుగా పనిచేయాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుని పై ఉందన్నారు. కాలనీవాసులు దయచేసి రోడ్లపై చెత్త వేయకండి, ఓపెన్ ప్లాట్ లలో చెత్త వేయడం వల్ల మురికి కుంపగా మారి రోగాల బారిన పడుతున్నారని అలాంటి పరిస్థితి లేకుండా ప్రతి ఒక్కరూ చెత్త రిక్షాలకు చెత్తను అందించాలని కాలనీవాసులను మనసు పూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. కాలనీవాసులు తలుచుకుంటే కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కాలనీవాసులు భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూశివపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రాజేష్ గౌడ్ , సురేష్ రాజు, మధుసూదన్ చారి, వెంకటేశ్వర్లు, నరేష్ కుమార్,కిషోర్ కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్ పల్చం శ్రీధర్ గౌడ్ , ప్రవీణ్ రెడ్డి , కరణ్ కుమార్ , శ్రీకాంత్ ,గోవర్ధన్, అమీర్, విష్ణు ,వెంకట్ భాను తదితరులు పాల్గొన్నారు.

# ఎముకల ఆరోగ్యానికి నీటి ప్రాముఖ్యత - మరచిపోకూడని రహస్యం

**- నేడు జాతీయ ఎముక - జాయింట్ దినోత్సవం - డా.బి. సాయి ఫణి చంద్ర,(సలహాదారు ఆర్థోపెడిక్, ఆర్థోస్కోపీ,జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ కిమ్స్ హాస్పిటల్స్)**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మనిషి దృఢంగా ఉండాలంటే ఎముకలు బలంగా ఉండాలి. మానవ శరీరం పూర్తిగా ఎముకల నిర్మాణంపై ఆధారపడ ఉంటుంది. అయితే ఈ ఎముకల బలమే మనిషి ఆరోగ్య రహస్యం. జాతీయ ఎముక జాయింట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎముకల ఆరోగ్యానికి చాలామందికి తెలియని ఒక ముఖ్యమైన అంశాన్ని గుర్తుచేసుకోవాలి. అదే నీటి ప్రాముఖ్యత.కాల్షియం, విటమిన్ డి, వ్యాయామం వంటివి ఎముకల బలానికి అవసరమని అందరికి తెలుసు. కానీ, నీరు కూడా అంతే ముఖ్యమైనదని చాలా తక్కువ మంది గమనిస్తారు. “ఎముకలు జీవించగల గుట్టు గల కణాలు. వాటిలో సుమారు 25% నీరు ఉంటుంది,“శరీరంలో నీటి కొరత వస్తే, ఎముకలు గట్టిపడిపోతాయి, అవే సులభంగా పగిలే ప్రమాదం ఉంటుంది.”నీటి తగినంత తీసుకోవడం ఎముకల ఆరోగ్యానికి క్రొత్త శక్తిని ఇస్తుంది. నీరు కాల్షియం శోషణ / శరీరమంతా పంపిణీకి అవసరం. నీటి లోపం వల్ల ఇది అర్ధవంతంగా జరగదు. ఎముకల పునర్నిర్మాణం %-% పాత కణాలను తొలగించి కొత్త కణాలు ఏర్పడే ప్రక్రియ. నీటి ద్వారా వేగవంతంగా జరుగుతుంది. నీటి కొరత దీన్ని మందగించేస్తుంది.

జాయింట్ ఆరోగ్యం, నీరు లేకుండా జాయింట్ల మధ్య ఉండే సైనోవియల్ ద్రవం తక్కువవుతుంది. ఫలితంగా కీళ్ల నొప్పులు, గట్టితనం, అధిక రాసిపోడం జరుగుతుంది.

నీటి కొరత వల్ల కలిగే లక్షణాలు: కండరాల మూర్ఛలు, జాయింట్ నొప్పులు, అలసట, గట్టితనం.

ఎముకల ఆరోగ్యానికి నీటి సేవనానికి సూచనలు:

రోజంతా నీటిని త్రాగడం, తురష, దోసకాయ, బత్తాయి వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు తినడం, టీ, కాఫీలు, మద్యం తగ్గించడం, వేసవి కాలంలో వ్యాయామ సమయంలో నీరు ఎక్కువ త్రాగడం“వయసు పెరిగేకొద్దీ శరీరం నీటిని నిలుపుకోలేకపోతుంది,” “రోజూ తగినంత నీరు త్రాగటం ద్వారా ఆస్టియోపోరోసిస్, జాయింట్ నొప్పులు వంటి సమస్యల నుండి మేము ముందస్తు రక్షణ పొందవచ్చు.”

## హబీబ్నగర్ పోలీస్ స్టేషన్లో మూడు ఏళ్ళలోపు తప్పిపోయిన చిన్నారి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃహబీబ్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాన్గార్ బస్తీ కమ్యూనిటీహాల్వద్ద ఓ మూడు ఏళ్ళలోపు చిన్నారి,తప్పిపోయి ఏడ్చుకుంటూ ఉండడంతో, పెట్రోలింగ్లోనున్న పోలీసులు ఆ చిన్నారిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి, చిన్నారి తల్లిదండ్రుల వివరాలను ఆరాతీస్తున్నారు. తప్పిపోయిన చిన్నారి పసుపు రంగు టీ షర్ట్,పింక్ కలర్ నిక్కర్ ధరించిందని,మూడు అడుగుల ఏత్తు ఉంటుందని,చిన్నారి హిందూ మతానికి చెందినదని పోలీసులు తెలిపారు. ఈ చిన్నారికి సంబంధించిన వారు ఏవరైనా ఉన్నా,లేకపోయిన,చిన్నారి సంబంధితులను గుర్తుపట్టేవారు ఏవరైనా ఉంటే, నేరుగా హబీబ్నగర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# ఆగస్టు 14న నగరంలో ఆటోల బంద్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పట్ల అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా నగరంలో ఆగస్టు 14న ఒక్కరోజు ఆటోల బంద్ నిర్వహిస్తున్నారు అని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆది వారం హైదర్గూడా ఎన్ ఎస్ ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమకు అన్ని రకాల ఆర్టిఏ సర్వీస్ ఛార్జీలకు చెందిన జీవో నెంబర్ 51ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కొత్త ఆటో షోరూం డీలర్లు, ఫైనాన్షియర్లు దళారులతో కుమ్మక్కై ఆటోలు బ్లాక్ లో విక్రయిస్తున్న వారిపై పీడీ యాక్ట్ కేసు పెట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి డ్రైవర్ కు రూ 12000 / వెంటనే చెల్లించాలని, బయట జిల్లాల నుంచి ఆటోలు నగరంలో చట్ట వ్యతిరేకంగా తిరగకుండా చర్యలు చేపట్టాలని, టూ వీలర్ టాక్సీలను బెంగుళూరు మాదిరిగా ఇక్కడ నిషేధించాలని, ఆటోమేటర్ చార్జీలను వెంటనే పెంచాలని ,ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫ్రీ బస్సు బదులు సంపూర్ణ మద్యపాన నిషేధం విధించాలని లేకుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కనుక ఆటో డ్రైవర్లు తమ సమస్యల పరిష్కారం కొరకు ఒక్కరోజు ఆటో బందులో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ముజాహిద్ హస్మి, నేతలు ముజఫర్, షేక్ అమీర్, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి ఆలయాలపై షెడ్డు నిర్మాణానికి కృషి చేయండి

### కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కలిసి విన్నవించిన శివారు కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయంపైన ఉన్న రేకుల షెడ్డును రెండు రోజుల క్రితం హయత్నగర్ ఎమ్మార్వో తన సిబ్బందితో కలిసి కూలగొట్టిన విషయంపై ఆదివారం వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కలిసి అక్కడ యధావిధిగా రేకుల షెడ్డు పునఃనిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దేవాలయం మీద ఉన్న రేకుల షెడ్డును యధావిధిగా నిర్మించుకునేందుకు తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని, ఈ విషయంపై హయత్నగర్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసి దేవాలయంపైన యధావిధిగా రేకుల షెడ్డును నిర్మించుకునేందుకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. క్రిష్ణ, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్, కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ లో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులను పరిశీలనకు వచ్చిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించిన ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

సూర్య
www.suryaa.com

సోమవారం
4 ఆగస్టు 2025

# స్టాక్ ట్రేడింగ్ ఫ్రాడ్ కేసులో ఓ నిందితుడిని అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః స్టాక్ ట్రేడింగ్ ఫ్రాడ్ కేసులో పలువురిని నిండా మోసగించి,తప్పించుకుని తిరుగుతున్న ఘరానా నిందితుడిని నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు నగర అదనపు కమీషనర్ పి. విశ్వప్రసాద్ తెలిపారు. ఈమేరకు సి.సి.ఎస్. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఘరానా నిందితుడికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. బౌద్ధనగర్‌లోని సిద్ధార్థ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న చిక్కాల సంతోష్‌కుమార్ (31) ప్రత్యేకంగా ఓ కన్‌స్టేన్సీని ప్రారంభించి,,పలువురు అమాయకులను ఫోన్,సోషల్ మీడియాద్వారా టెలిగ్రామ్ యాప్,వాట్సాప్ కాల్స్,మెస్సెజెస్,ఇంటర్నేట్ కాల్స్,కమ్యూనికేషన్ ఛానళ్ళద్వారా వారికి మాయమాటలు చెప్పి,వారిని తన బుట్టలో వేసుకునేవాడు. అమాయకులకు దుబాయ్,సింగపూర్ దేశాలను సందర్శించవచ్చని,అక్కడ స్టడీ పద్ధతిద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ సంస్థ పూర్తి సేవలు అందిస్తుందని నమ్మించాడు. కాంబోడియా దేశంలోకూడ తన అనుచరులను ఉంచి, వారిద్వారా బ్యాంకింగ్ లావాదేవీలు కొనసాగించి, పలువురు నిరుద్యోగులనుంచి స్టాక్ ట్రేడింగ్ ఫ్రాడ్‌కు పాల్పడ్డాడు. ఇప్పటికే ఇతనికి సంబంధించిన నలుగురు అనుచరులనుకూడ అరెస్టు చేయడం జరిగిందని, నిందితులమీద దేశ వ్యాప్తంగా ఆరు కేసులు నమోదు అయినట్లు వారివద్దనుంచి 24 డెబిట్ కార్డులు,5పాస్ బుక్కులు,7చెక్‌బుక్కులు,ఒక ల్యాప్‌టాప్, 15 మొబైల్,రెండు ట్యాబ్‌లు,హైటెక్ టి.వి.ప్రెస్ ఐ.డి. కార్డులనుకూడ స్వాధీనం చేసుకున్నట్లు అదనపు కమీషనర్ తెలిపారు. ఈ కేసును ఏ.సి.పి. జైపాల్‌రెడ్డి, ఆర్.జి. శివమారుతిల పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ ఎం. సీతారాములు, ఎస్.ఐ. ఏ. శ్రీకాంత్,సిబ్బంది అఫ్సర్,పవన్,వినయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# 'నిరంతర ఉద్యమాలతోనే విశ్వకర్మలు, బీసీల్లో చైతన్యం వస్తుంది'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః విశ్వకర్మ లెజెండరీ అవార్డులను ఇప్పటివరకు ఇవ్వడం జరిగిందని విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వ నాథుల పుష్పగిరి పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా 60వేల మ ందితో నెట్ వర్క్ ఏర్పాటు చేసి20 రాష్ట్రాల నుండి 400మందికి పైగా ప్రతిభా వంతులైన విశ్వకర్మలను సత్కరించడం జరిగింద న్నారు.ఇటీవల ట్యాంక్‌బండ్ నుండి శ్రీశైలం వరకు చేసిన బైక్‌ర్యాలీ విజయవంతం అయ్యిందన్నారు. సోషల్‌మీడియాలో 4.5మిలియన్ల వ్యూస్ రావడంతో మనం చేస్తున్న ఉద్యమాలను సమాజం వీక్షిస్తుందనే విషయం ,సంఘీభావం తెలుపుతు న్నారనే భరోసా కలిగిందన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజంలో అత్యధిక ఆత్మహత్యలు జరుగుతున్నా యని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితి మారాలని అన్నారు. 1100 సంసవత్సరంలో 4వేల కరణాలతో రాజ్యవ్యస్థ విశ్వబ్రాహ్మణ సమాజం చేతిలో ఉందన్నారు. తెల్లాపూర్ లోని తెలంగాణ పురం శాసనం రూపొంది తెలంగాణ పేరును స్థిరపడటానికి కారణం చేసింది విశ్వబ్రాహ్మణులేనని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు అనంతోజుబ్రహ్మయ్య, నక్సల్స్ ఉద్యమంలో తొలి అమరుడు బాబురావు విశ్వకర్మ, తెలంగాణ మలి దశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి,ఉద్యమ దిక్సూచి మారోజు వీరన్న ,ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొ.జయశంకర్‌తో పాటు ఎందరో విశ్వబ్రాహ్మణలు తెలంగాణ సమాజం నిర్మాణంలో కీలకభూమిర వహించారని తెలిపారు. కవులు, కళాకారులు అధికశాతం విశ్వబ్రాహ్మణు లేనని అన్నారు.సాంస్కృతిక చైతన్యయాత్రగా పాదయాత్ర 450కి.మీ గా రూపొందింద న్నారు.సాంస్కృతి ఉద్యమం ,రాజకీయ విప్లవానికి పునాది అన్నారు. విశ్వకర్మల చైతన్యానికి ఈ పాదయాత్ర దోహదపడిందన్నారు. బీసీ ఉద్యమనేతలు దేవేందర్‌గౌడ్, చెరుకుసుధాకం ,రాంమోహన్‌గౌడ్ ..తదితరుల వద్ద తాను రాజకీయ నిర్మాణాం కోసం పనిచేయడం జరిగిందన్నారు.బీసీ ఉద్యమాల్లో ముందున్న గౌడ్‌లకు సంఘీభావం తెలపడం జరిగిందన్నారు. విశ్వకర్మ జాతియోసం ఈ పాదయాత్ర చేసామన్నారు.రాజ్యాధికారం కోసం స్థానిక సంస్థల్లో వాటాకోసం ఈ పాదయాత్ర లక్ష్యంగా సాగిందన్నారు.విశ్వకర్మల్లో భయం పోయేందుకు, ఒకరైనా ముందుకు వచ్చి ఉద్యమించాలనే సంకల్పంతో తాను ముందుకు వచ్చానని అన్నారు. వ్యాసాలు, కవిత్వంతో పాటు విశ్వకర్మసంఘాల్లో కదలిక కోసం, బీసీల రాజ్యాధికారం కోసం ఈ పాదయాత్ర తయారయ్యిందన్నారు.

నిరంతర ఉద్యమంతోనే చైతన్యం వస్తుందన్నారు. ఈ పాదయాత్రకు సోషల్ మీడియాలో 4మిలియన్ల వ్యూస్‌తో సంఘీభావం లభించిందన్నారు. ఇచ్ఛాపురం నుండి తిరుపతి వరకు త్వరలో 1100కి.మీ పాదయాత్ర చేస్తామ న్నారు. 2029నాటికి 2వేలమంది యువనేతలను తయారు చేస్తామన్నారు. ఉద్యమం చేయకపోతే మన విశ్వకర్మల అస్తిత్వానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. పాదయాత్రకు సహకరించిన బీసీ సమాజానికి , విశ్వకర్మలకు ఆయన ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# సాహెబ్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో వైభవంగా తొట్టెల ఊరేగింపు

## ఉత్సవాలలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో త్రినేత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని శ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన బోనాల ఉత్సవాలు ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగాయని, చివరగా శివారు కాలనీలలో శ్రావణ మాసంలో గ్రామస్తులు బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకొని అమ్మ వారికి మొక్కులు సమర్పించుకున్నారని గుర్తుచేశారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో సంజయ్‌కుమార్‌తో పాటు తెలంగాణ ఉద్యమ కారుడు, గోల్డ్ మాన్ బక్కి బాబుగౌడ్, శ్రీ త్రినేత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు శివ, ప్రవీణ్, మల్లీ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా లింగా దీక్షా ధారణ సమ్మేళనం కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం అంబర్‌పేట్‌లో లింగా దీక్షా ధారణ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురు ద్వారకా లింగా శివాచార్య స్వామి వారు పాల్గొని,వారి సమక్షంలో 55 మంది లింగా దీక్ష ధారణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సమాజ్ ప్రతినిధులు ప్రత్యేకంగా గురు ద్వారకా లింగా శివాచార్య స్వామిని ఘనంగా సత్కరించి, వారినుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో శేమ్లే మల్లికార్జున్,సంతోష్ జన్‌వాడే,బిరదార్ శివ,లోకేష్ పాటిల్, బిరాదార్ అనిల్‌తోపాటు గోషామహల్ నియోజకవర్గం సంఘ సేవకుడు శేమ్లే సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకులు జగన్నాదంకు పురస్కారం

## ప్రశంసా పత్రం అందజేసిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సావిత్రిభాయి పూలే ఫౌండేషన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తు సమాజ హితం కోసం పని చేసే వారిని ప్రోత్సహించేందుకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అందించే అరుదైన ప్రశంసా పురస్కారం సామాజిక సేవకులు, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదంకు దక్కింది. ఈ మేరకు హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో జరిగిన 70వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, బాల కార్మిక నిర్మూలన రాష్ట్ర సదస్సులో సామాజికంగా తన సేవలను అందిస్తున్న జగన్నాదంకు సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షులు గోపి, సి.ఈ.ఓ పరమే శ్వరిలు జగన్నాదంకు ప్రశంసా పత్రం అందజేసి మెమొంటోతో సత్కరించారు.

# ఘనంగా శ్రావణమాసం బోనాల వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ ఇందిరా నాగర్ పోచమ్మ తల్లి, రాజీవ్ గాంధీ నగర్ లోని నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకల్లో మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు రంగనాయప్రసాద్, ఆలయ కమిటీ ఛైర్మన్ సలీం, తాజా మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్ సుధాకర్, కో-ఆప్షన్ సభ్యులు జ్యోతి సతీష్, బీఅర్‌ఎస్ జెనరల్ సెక్రటరీ దూసుకంటి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ, బౌరంపేట్ ప్యాక్ డైరెక్టర్ జీతయ్య, నిజాంపేట యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అలకనంద గజల్ పుస్తకావిష్కరణ



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 3 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గజల్ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ గజల్ కవి, కీర్తి పురస్కార గ్రహీత కొరుప్రోలు మాధవరావు రచించిన అలకనంద గజల్ పుస్తకావిష్కరణతో పాటు"అలకనంద" ఆడియో ఆల్బమ్ ను ఆవిష్కరణ సభ రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జస్టిస్ నేరెళ్ళ మాల్యాద్రి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అలకనంద గజల్ పుస్తకంలోని గజల్స్ అందరికి అర్థమయ్యే రీతిలో అద్భుతంగా రచించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. గజల్ సాహిత్య వేదిక అధ్యక్షుడు సభాధ్యక్షుడు ఇరివింటి వెంకటేశ్వర శర్మ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాతిపాక మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బండ చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద లైటింగ్ సిస్టమ్ ప్రారంభం



## బండచెరువు అభివృద్ధికి కృషి కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బండచెరువు పరిరక్షణ, అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. హార్టికల్చర్ విభాగం వారి ఆధ్వ ర్యంలో రూ 30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన లైటింగ్ సిస్టమ్ ను ఆదివారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బండచె రువు పరిసరాలను బ్యూటిఫికేషన్ చేయడా నికి తన శాయశక్తులా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇక్కడ ఉన్న వాకింగ్ ట్రాక్ వద్ద అంధకారం నెలకుంటుండ టంతో వాకర్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని తెలిపారు. వారి వినతి మేరకు ఈ సమ స్యను సంబంధిత హార్టికల్చర్ విభాగం అధి కారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు సాను కూలంగా స్పందించారని చెప్పారు. హార్టికల్చ ర్ అధికారుల సహకారంతో అవసరమైన నిధులు మంజూరు చేయించి, ఇక్కడ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈరోజు ఈ పనులు ప్రారంభం కావ డంతో అంధకారం నెలకొన్న బండచెరువు పరిసరాలు వెలుగుజిలుగులు విరజిల్లుతా యని, నేటితో అంధకారం సమస్య పరిష్కా రమైనట్లేనని స్థానికులు, సమీప కాలనీల ప్రజలు, వాకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నారు. ప్రజలు అందరి తరుపున హార్టిక ల్చర్ విభాగం అధికారులకు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ విభాగం అధికారి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమేష్ సింగ్, బి కే శ్రీనివాస్, సత్యనారాయణ, సంపత్ రావు, పెంటయ్య, ప్రభాకర్ గౌడ్,శివరాజ్,తల్వార్,రమేష్, బద్రి నారాయణ, కృష్ణ ప్రసాద్, గోపీనాథ్, హరీష్, సుబ్బారావు, మల్లేశం, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మలు రాజకీయ చైతన్యంతో ముందుకెళ్లాలి

## బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ టి. చిరంజీవులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విశ్వకర్మ కులస్తులు రాజకీయ చైతన్యం తెచ్చుకొని , రాజ్యాధికారం దిశగా ముందుకు వెళ్లాలని బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధినేత విశ్వనాధుల పుష్పగిరి 450 కిలోమీటర్ల పాదయాత్ర ముగిసిన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి చిరంజీవులు మాట్లాడుతూ.. ఒకప్పుడు ఎంతో వైభోపేతంగా ఉన్న విశ్వకర్మలు, ఇతర బీసీ కులాలు యాత్రికరణ, గ్లోబలైజేషన్ ఫలితంగా వృత్తులు, ఉపాధి కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వకర్మలు ఎమ్మెల్యేలుగా చట్టసభల్లో లేనందునే వారు అభివృద్ధిలో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వకర్మ జాగృతి కోసం పుష్పగిరి చేసిన సుదీర్ఘ పాదయాత్రతో జాతి చైతన్యవంతం అవుతుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ చైతన్యం వచ్చే దిశగా ప్రతి ఒక్కరు వివిధ రూపాల్లో పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో



విశ్వనాథుల పుష్పగిరి మాట్లాడుతూ, తెలంగాణలో రాయలసీమలో విశ్వకర్మల పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. రాజకీయ చైతన్యం, రాజకీయ నాయకత్వం పెంపొందించడమే లక్ష్యంగా తన పాదయాత్ర సాగింది అని అన్నారు. చామకూర రాజు మాట్లాడుతూ బీసీలు సంఘటితంగా రాజకీయ అధికార కోసం అనేక రూపాలలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విశ్వనాథుల పుష్పగిరిని చిరంజీవిలతో పాటు సభకు హాజరైన వారందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కె.వి గౌడ్, బత్తుల సిద్దేశ్వరులు పటేల్, డాక్టర్ అవ్వారువేణు కుమార్, అంబాల నారాయణ గౌడ్ ,ఐలి వెంకన్నగౌడ్ ,కొండపల్లి రజిత, లక్ష్మణ్, ,ముత్యాల సదాశివ, రమేష్ యాదవ్, లింగేష్ యాదవ్,సుమంత్, లక్మన్, రజిత, పర్వతం వాని, ఇటికల సదాశివ, శ్రీమాన్, విష్ణు వర్ధన్, కొంగర నరహరి తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి కేసులో 12కి చేరిన అరెస్టులు..

- కీలకంగా మారిన ముగ్గురు మహిళలు నెట్వర్క్ - తెలుగు రాష్ట్రాల నుంచి మరో నాలుగు రాష్ట్రాల వరకు విస్తరించిన నమ్రత ఏజెంట్ల విస్తరణ

- ఐవీఎఫ్ క్యాంపుల ముసుగులో సరోగసి మోసం.. 30 నుంచి 50 లక్షల వసూళ్లు - పిల్లలను కొనుగోలు చేసి సరోగసి పేరుతో అప్పగింత.. భారీ మోసంపై దర్యాప్తు ముమ్మరం

సిటీబ్యూరో, ఆగస్టు 3:దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న సృష్టి కేసులో కొత్త పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, తాజాగా మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నలుగురిలో ఈ ముగ్గురూ మహిళలే కావడం కేసు దర్యాప్తులో కీలక మలుపుగా భావిస్తున్నారు. దర్యాప్తు వివరాల ప్రకారం, అరెస్టయిన ఈ ముగ్గురు మహిళలు తెలుగు రాష్ట్రాల్లో డాక్టర్ నమ్రతకు ఏజెంట్లుగా వ్యవహరించినట్లు పోలీసులు వెల్లడించారు. శిశువుల క్రయ విక్రయాలలో వీరు నమ్రతకు నేరుగా సహకరించారు. ఈ సేవలకు ప్రతిఫలంగా డాక్టర్ నమ్రత ఏజెంట్లకు భారీగా నజరానాలు ఇచ్చినట్లు ఆధారాలు లభించాయి. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, మరో నాలుగు రాష్ట్రాల్లో కూడా నమ్రతకు మహిళలతో కూడిన విస్తృత నెట్వర్క్ ఉన్నట్లు దర్యాప్తులో బయటపడింది. పోలీసుల ప్రకారం, నమ్రత తన నెట్వర్క్ న్ను విస్తరించడానికి పలు జిల్లాల్లో ఐవీఎఫ్ కోసం ఉచిత క్యాంపులు నిర్వహించేది. క్యాంపులకు వచ్చిన దంపతులకు "ఐవీఎఫ్ ద్వారా పిల్లలు కలుగుతాయి" అని నమ్మబలికేది. అయితే, ఐవీఎఫ్ బదులు వారిని సరోగసికి రెఫర్ చేసి మోసం చేసేది. సరోగసి కోసం దంపతుల నుండి రూ. 30 లక్షల నుండి రూ. 50 లక్షల వరకు వసూలు చేసేది.

శిశువుల క్రయ విక్రయాల మోసం ఈ మోసపూరిత ప్రక్రియలో భాగంగా నమ్రత.. పిల్లలను కొనుగోలు చేసేది. వాటిని సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా చూపించి దంపతులకు అప్పగించేది. ఈ విధంగా అనేక కుటుంబాలను భారీగా మోసం చేసినట్లు అధికారులు నిర్ధారించారు. పోలీసులు ప్రస్తుతం ఈ నెట్వర్క్ వ్యాప్తి, ఆర్థిక లావాదేవీలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న సహచరులపై మరింత దర్యాప్తు జరుపుతున్నారు. ఈ కేసులో మరిన్ని కీలక బహిర్గతాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పేద కుటుంబాలే లక్ష్యం ……సృష్టి ఫెర్టిలిటి సెంటర్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో గోపాలపురం పోలీసులు కృష్ణ అనే ఏజెంట్ ను అరెస్ట్ చేశారు. ఇప్పటికే ఏజెంట్లు హర్షరాయ్, సంజయ్, రిసెప్షనిస్ట్ నందినిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్ట్ ల సంఖ్య 12కి చేరింది. విశాఖ పట్నంలోని ఏజెన్సీ ప్రాంతాలు, విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాల్లో పిల్లలను విక్రయించే వారి కోసం ఏజెంట్లు గాలిస్తున్నట్లు గుర్తించారు. ఎక్కువ మంది పిల్లలు కలవారిని, పేద కుటుంబాలు లక్ష్యంగా ఏజెంట్లు హర్షరాయ్, కృష్ణ, సంజయ్ ల వేట కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వివరాలను ఏజెంట్లు హైదరాబాద్ లోని సృష్టి రిసెప్షనిస్ట్ నందినికి అందిస్తున్నట్లు తెలిపారు.

# శివాలయం భూముల కబ్జాను అడ్డుకోవాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నకిలీ ఆధారాలతో శివాలయానికి చెందిన 100 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హైకోర్టు అడ్వకేట్ కొల్లపు రెడ్డి సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ తో కలిసి ఆయన మాట్లాడారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం, తారామతి పేట గ్రామంలో ఉన్న 400 ఏళ్ల నాటి పురాతన శివాలయానికి వంద ఎకరాల భూమిని కోరకొప్పుల మూలస్వామి , భూలక్ష్మిలు దానంగా ఇచ్చారని అన్నారు. ఈ భూమిని మూలచంద్రయ్య అతని కుటుంబ సభ్యులు 2013లో చనిపోయిన మూల కృష్ణ, శంకరయ్య పేరిట పత్రాలు సృష్టించి తమదిగా చెబుతున్నారని అన్నారు. దాతల కూతురైన రజిని అలియాస్ విజయ సర్వే నంబర్ 103 నుంచి 116, 134 నుంచి 140, 155 నుంచి 1507 , 242 నుంచి 245 లలో ఉన్న 100 ఎకరాలు భూమినీ ఆమె కుటుంబీకులు దేవుని సేవ కోసం దారా దత్తం చేశారని తెలిపారు. ఆ భూమిని ప్రస్తుతం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ భూమిని పేదల కోసం, ఇండ్లు లేని వారి కోసం ఉపయోగించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాలపై రేకుల షెడ్డు పునఃనిర్మాణానికి సహకరించండి

## బిఎన్‌రెడ్డినగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి కాలనీల వాసుల వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రిన గర్ బ్యాంక్ కాలనీలో గత రెండు రోజుల క్రితం హయత్‌గనర్ ఎమ్మార్వో తన సిబ్బంది తో కలిసి పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాలపై ఉన్న షెడ్డును కూల్చి వేశారని ఈ విషయంపై అధికారులతో మాట్లాడి ఆలయాలపై రేకుల షెడ్డు పున ఃనిర్మాణానికి సహకరించాలని పలు కాలనీల వాసులు ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఎమ్.ఆర్.ఓ, ఆర్డీఓ లతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కషి చేస్తానని కాలనీ వాసులకు అరవింద్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రినగర్ ఫేస్ - 4 అధ్యక్షులు మనోజ్‌గౌరిశెట్టి, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. క్రిష్ణ, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ అధ్యక్షులు శేఖర్, భవానీ ఎన్‌క్లేవ్ అద్యక్షులు ప్రశాంత్‌గౌడ్, గాయత్రినగర్ ఫేస్-3 అధ్యక్షులు రాజుగౌడ్, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షులు రామునాయక్, యాదగిరి రాజు, సురేష్, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రమణ కాలనీ ఫేస్ 2 అధ్యక్షులుగా బ్రహ్మచారి నియామకం



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ శ్రీ రమణ కాలనీ ఫేజ్ 2 కాలనీ అధ్యక్షులు గా బ్రహ్మచారి ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకి గౌరవ పదవిని అందించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కాలనీవాసులకు అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పరిష్కారం దిశగా నా తోటి సహచరులతో కలసి పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యుల పేర్లను ఆయన వెల్లడించారు. గోవర్ధన్ రెడ్డి బిజనరల్ సెక్రటరీ, వాసుదేవ రావు బివైస్ ప్రెసిడెంట్ 1, సుధాకర్ రెడ్డి బి వైస్ ప్రెసిడెంట్ 2,అశోక్ గౌడ్‌బిజాయింట్ సెక్రటరీ,గుర్నాథ్ రెడ్డి బి ట్రెజరర్, గోపాల్ రెడ్డి బిగౌరవఅధ్యక్షులు, ఇబ్రహీంబి మెంబర్. నూతన కమిటీ సభ్యులకు కాలనీవాసులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, సురేష్ రెడ్డి,లింగం యాదవ్,జైపాల్ రెడ్డి,జంగయ్య గౌడ్,కొండల్ రెడ్డి, యాదవ రెడ్డి,నారాయణగౌడ్,వెంకటేష్ నాయక్, వెంకట్ రెడ్డి, దేవుడమ్మ, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డు లో రూ. 1 కోటి 59 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం నిర్మాణం పనులను మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మై హెూమ్ జ్యువెల్ వెనుక గేట్ నుండి హుడా కేఫ్ వద్ద గల కేకేఎస్ బేకర్స్ రోడ్డు పనులతో రోడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం అవుతుందని అన్నారు.నాడు 40 కోట్ల రూపాయలతో మంజీర మంచి నీటి పైప్ లైన్ పునరుద్ధరించడం జరిగినది అని, పాత పైప్ లైన్ వలన లీకేజీ ల వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని , మంచి నీరు వృధా కావడం వలన పాత పైప్ లైన్ స్థానంలో కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని, సుమారు 7 %ఖఎ% ల మేర పైప్ లైన్ మార్చమని ,పైప్ లైన్ పూర్తయిన తర్వాత ఇప్పుడు ప్రజల సౌకర్యార్థం 1 కోటి 59 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి



చేసి , ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశాలిచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# ఆకట్టుకున్న ప్రణవి చింతలపూడి అరంగేట్ర ప్రదర్శన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3: ప్రముఖ నృత్య గురువు ప్రీతి తతంభోట్ల శిష్యురాలు కూచిపూడి కళాకారిణి ప్రణవి చింతలపూడి అరంగేట్ర ప్రదర్శన రవీంద్ర భారతి లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నృత్య విశ్వవిద్యాలయం విభాగాధిపతి డాక్టర్ జొన్నలగడ్డ అనురాధ, కర్ణాటక సంగీత విద్వాంసుడు ప్రిన్స్ రామ వర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రణవి చింతలపూడి దుబాయ్ క్యాంపస్‌లోని బిట్స్ పిలానిలో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ చదువుతూ.. ఆమె గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రీతి తతంభోట్ల వద్ద కూచిపూడిలో శిక్షణ తీసుకుని అరంగేట్ర ప్రదర్శన చేయ డం అభినందనీయమన్నారు. ఐదు సంవత్సరాల వయస్సులో కూచిపూడిలో తన ప్రయాణాన్ని ప్రారంభిం చిన ప్రణవి, తన గురువు వద్ద నిష్ణాతులైన ప్రదర్శనకారిణిగా ఎదిగిందని పేర్కొన్నారు. అమెరికాలోని సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రణవి గుర్తింపు పొంది పొందడం సంతోషదా యకమన్నారు. కూచిపూడి నృత్యకారిణిగానే కాకుండా ప్రస్తుతం తన విద్యా కార్యకలాపాలను నైపుణ్యంగా సమతుల్యం చేసుకుంటూ డిప్లొమా చదువుతోందని వివరిం చారు. ప్రణవి తన గురువుతో పాటు కళ్యాణ శ్రీనివాసం, నవరస నటభామిని వంటి ప్రఖ్యాత బ్యాలేలో ప్రధాన పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించిందని



తెలిపారు. తనికెళ్ళ భరణి , ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ తదితర ప్రముఖ వ్యక్తుల నుండి ప్రశంసలు అందుకుందన్నారు . ఆమెకు “నృత్య విస్మయ, నాట్య సురభి” బిరుదులు లభించాయన్నారు. ప్రణవి భారతదేశంతో పాటు యుఎఇ అంతటా తన కళను ప్రదర్శించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాం క్షించారు. సభకు ముందు ప్రణవి ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సూచించారు.ఈ మేరకు రైట్‌కేర్ క్లినిక్ బహుళ ప్రత్యేకతల వైద్య కేంద్రాన్ని హైదరాబాద్ ఆఫీస్ పేట్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తొ కలిసి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత బిజీ జీవితంలో ఆరోగ్యం గా ఉండటం చాలా అవసరం అన్నారు. ఆరోగ్యం కోసం ప్రజలు అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యాభివృద్ధి కోసం రైట్ కేర్ క్లినిక్ లాంటి ఆరోగ్య కేంద్రాల అవసరంఉందన్నారు. అమెరికా లో ఉన్నా, ఇక్కడి వారి ఆరోగ్యం కోసం ఈ క్లినిక్ ప్రారంభించిన మనోహర్ ను అభినందించారు. ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందిస్తూ క్లినిక్ అభివృద్ధి చెందాలన్నారు. కాలనీ వారందరికీ అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందిస్తూ ఈ క్లినిక్ మంచి పేరుతెచ్చుకుంటుంద న్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించే ఆశయం తో మొదలయిన రైట్ కేర్ క్లినిక్ లో తాను కూడసేవలుఅందించే భాగ్యం కలిగినందుకు ఆనందంగా ఉందని డాక్టర్ హేమలత పేర్కొన్నారు.తనతో పాటు అనుభవం ఉన్న డాక్టర్ ల సేవలతో ఈ క్లినిక్ పనిచేస్తుందన్నారు. రైట్ కేర్ క్లినిక్ లో అందుబాటు లో ఉండే సదుపాయాలు డా.సంకీర్త్ వివరించారు. కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ప్రారంభోత్సవ వేడుక లో పాల్గొని, ఆరోగ్య పరీక్షలను స్వయంగా పరిశీలించి క్లినిక్ యాజమాన్యానికి, డాక్టర్లకు అభినందనలు తెలిపారు.ఈ క్లినిక్‌లో పీడియాట్రిక్స్, గైనకాలజీ, ఫిజియోథెరపీ సేవలు లభిస్తాయని క్లినిక్ ప్రతినిధులు తెలిపారు. త్వరలో న్యూరాలజీ, యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఈఎన్టీ,డయాబెటాలజీ తదితర విభాగాలను ప్రారంభించి సంపూర్ణ వైద్య సేవల కేంద్రంగా మారనుందన్నారు. వివరాల కోసం రైట్ కేర్ క్లినిక్ ఫోన్ నెంబర్ 91-4035 789 789 నుసంప్రదించాలన్నారు.

## గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముషీరాబాద్ ఆర్టీసి చౌరస్తానుంచి భోలక్‌పూర్ సి.జి.ఓ.టవర్స్‌వరకుగల ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ఆపరేషన్ రోప్ కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా ట్రాఫిక్ ఎస్.ఐ.పెంటా గౌడ్,ఆర్.ఎస్.ఐ. కార్తీక్ గౌడ్,ట్రాఫిక్ సిబ్బందితోకల్సి ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పార్కింగ్ చేసిన వాహనాలను స్వాధీనం చేసుకోవడమేగాక ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను,అక్రమ పార్కింగ్‌లను తొలగించి,పార్కింగ్ కేసులను నమోదు చేశారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని, దైవచింతనతోనే మానసిక ప్రసాదత కలుగుతుందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోనీ నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకల్లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొన డం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వేద పండితుల ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముది రాజ్, బాలాజీ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, సీనియర్ నాయకులు దర్శన్ రెడ్డి, ధర్మా ండ్డి, ఆకుల బాబు, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ, మహిపాల్ రెడ్డి, వార్డు ప్రెసి డెంట్లు కామేశ్వర రావు, సోమరాజు, నాయకులు బంటి, బాబీ, ప్రభాకర్ రావు భూషణ్, గోపి, లక్ష్మణ్, కోటయ్య, దిలీపు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కు చెందిన మిత్ర బృందం ఆదివారం 10 మంది విద్యార్థులకు 1,25,000 రూపాయల స్కాలర్షిప్స్ అందజే శారు. శివపురిలోని కార్పొరేటర్ కార్యాలయం లో శ్రవణ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో కార్పొ రేటర్ తండ్రి, బీజేపీ సీనియర్ నేత ఊరపల్లి రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా శ్రవణ్ మిత్ర మండలిలోని సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసే స్నేహితులు ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని జాతీయ భావజాలం మరింత పెంపొందించుకోవాలని సూచించా రు. దేశానికి మీ అవసరం వచ్చినప్పుడు సేవ చేసేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రి, రవి, శివానంద్, విద్యార్థి, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# గోపన్‌పల్లిలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణమాస బోనాల ఉత్సవాలు

### పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లిలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన శ్రావణ మాస బోనాల పూజ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ , సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాదాపు మూడు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రావణ మాసం లో బోనాల పండుగ తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు.మన సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు.అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. బోనాల పండుగలో పాల్గొన్న భక్తులకు అయిన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షుడు, బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ,భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సినారే సాహిత్య పురస్కారాలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మహా కవి సినారే కళా పీఠం ఆధ్వర్యం లో సినారే సాహిత్య పురస్కారాలను ప్రధానం చేశారు.13మంది సాహితీకారులను సత్కరించారు.మల్లికేడి రాములు సంస్థ అధ్యక్షులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.డా. లింగంపల్లి రామ చంద్ర కు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రధానం చేశారు.డా. నందిని సిధారెడ్డి సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు

# కొంపల్లి మున్సిపాలిటీలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి : ఎమ్మెల్యే వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్వేతా శుభం అపార్ట్మెంట్స్ ముఖద్వారంను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం శుభసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెట్టును నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కె.ఎంటర్‌ప్రైజెస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మ, మెదక్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్. కె. ఎంటర్ప్రైజెస్ అధినేత రాంబాబు ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, హన్మంత్ రెడ్డి, బాల్ రాజ్ యాదవ్, ఏగుల మహేందర్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, వేణు గౌడ్, నర్సింగ్ గౌడ్, శ్రీశైలం, నవీన్ గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి

### ఆధ్వయ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి కోమటి రెడ్డి వెంకటే రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని, సాగర్ రోడ్ లో నూతనంగా నెలకొల్పిన ఆధ్వయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతనంగా నెలకొల్పిన ఆధ్వయ ఆసుపత్రిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పేద ప్రజలకు తక్కువ ధరతో వైద్యనదించాలన్నారు. అనంతరం చింతలకుంట నుండి హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు,త్వరలో డబుల్ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టనున్న సందర్భంగా రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,

# 10 కే రన్‌లో పాల్గొన్న ఉప్పల





హయత్ నగర్, మేజర్ న్యూస్: నాగోల్ బండ్ల గూడ డీఆర్ఎఫ్ ట్రైనింగ్ సెంటర్ లో కేఎన్ఆర్ సైక్లింగ్ నాగరాజు ఆధ్వర్యంలో ఇందు ఇంటర్నేషనల్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన తెలంగాణ హిస్టారికల్స్ 10 కే రన్ అండ్ రైడ్ 3థర్డ్ ఎడిషన్ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి టీపీసీసీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఆయన కూడా రన్ లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందు ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# పర్వాజ్ హెూటల్ అండ్ మండి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 128 చింతల్ డివిజన్ గణేష్ నగర్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటుచేసిన పర్వాజ్ హెూటల్ అండ్ మండి రెస్టారెంట్ ను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ అతివేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో రెస్టారెంట్ రంగం ఒకటని, భోజన ప్రియులను ఆకట్టుకునేందుకు వినూత్న రుచులను భోజన ప్రియులకు అందజేసి దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు బసవ రాజు, కెపి.వెంకటేష్, శేఖర్ రావు, వరప్రసాద్, డేగ రాము, సాంబయ్య, మురళీ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సామ్రాట్, పంగ రాజు, కిరణ్ యాదవ్, మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
4 ఆగస్టు 2025

## మౌలాలి డివిజన్‌లో అభివృద్ధి పనులకు సహకరించాలి : గున్నాల చంద్రశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ లో వివిధ కాలనీలలో అవసరమైన వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి సహ కరించాలని బీజేపీ సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ కోరారు. ఆదివారం ఆయన, మల్కాజిగిరి ఎంపీ ఈట ల రాజేందర్ ను కలిసి వివిధ అభివృద్ధి పను ల ప్రతిపాదనలను ప్రతులను అందజేశారు. అనంతరం చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడు తూ, మౌలాలి డివిజన్ లో నేటికీ అనేక కాలనీలలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సుమారు 35 ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయాల్సి ఉందని, వీటిని జిహెచ్ఎంసి కమిషనర్ ద్వారా సాంక్షన్లు వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని, ఎస్ఎన్ డీపీ నిధులు ద్వారా బాక్స్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఎంజే కాలనీ నుండి చందాబాగ్ వరకు,చందా బాగ్ నుండి షఫీనగర్ వరకు, సంతోషిమాన గర్ నుండి బండచెరువు వరకు బాక్స్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నా రు. మౌలాలి ఎస్ పీ నగర్, ప్రశాంత్ నగర్ కాలనీలలో నాలా సమస్యలపై ఎంపీ ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించాలని చంద్రశేఖర్ యాదవ్ కోరారు. ఎంపీని కలిసిన వారిలో గీతానగర్ పవన్ కుమార్, అంకమ్మరావు ఉన్నారు.

## పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలి
- ట్యాంక్ బండ్‌పై పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగష్టు 8 న డిల్లీలో జరిగే పండుగ సాయన్న జయంతి కరపత్రాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్, బిసి విధ్యార్ధి సంఘం రాష్ట్ర నాయకుడు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పండుగ సాయన్నవిగ్రహాన్నిట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ఆగష్టు 8 న గ్రామ గ్రామాన పండుగ సాయన్న జయంతి వేడుకలను గ్రామ గ్రామాన పండుగ సాయన్న జయంతి వేడుకలను బిసిలు ఘనంగా నిర్వహించాలని అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

## బీసీల సంక్షేమం కోసం బీసీ నాయకులమంతా కలిసికట్టుగా పని చేయాలి

- చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య
- చేవెళ్ల మండల బీసీ సంఘం సంక్షేమ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ నియామకం



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 3) బీసీల సంక్షేమం కోసం బీసీ నాయకులు అంతా కలిసికట్టుగా పనిచేయాలని చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య అన్నారు. ఆదివారం రోజున చేవెళ్ల మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా చాకలి వెంకటేష్ ఎన్నికయ్యారు. వీరిద్దరికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బండమీది వెంకటయ్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం బీసీలందరూ ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిందని, మైనార్టీలను కలపకుండా, కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేదాకా ప్రభుత్వంపై బీసీ నాయకులు అంతా ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన శేఖర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత బాధ్యతలు ఇచ్చినందుకు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు, చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు వెంకటయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, చేవెళ్ల మరియు శంకర్పల్లి బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 03) : జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలంటే చిన్నప్పటి నుంచే ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్ రావు సూచించారు. ఆదివారం మండలంలోని మంచాల, రంగాపూర్ గ్రామాలలో వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువంటే కేవలం అక్షర జ్ఞానం కాదని, దేశ అభివృద్ధిలో కీలకమైన భాగమని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు సమాజంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయులు గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అంబేద్కర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సేవా రంగంలో మథర్ థెరిస్సా వంటి వారిని ఆదర్శంగా తీసుకోని, సృజనాత్మకంగా ఆలోచిస్తూ.. అబ్దుల్ కలాం, థామస్ అల్వా ఎడిసన్ వంటి వారి మార్గంలో అడుగులు వేసి సరికొత్త అంశాల్ని పరిశీలించి, పరిశోధించి అద్భుతమైన ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తరగతి గదిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ బాలోత్సవ కమిటీ కార్యదర్శి సోమన్న విద్యార్థులకు సూచించారు. వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్లకు సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులను ట్యూషన్ సెంటర్లలో నియమిస్తున్నామని వెన్నెల ఫౌండేషన్ చైర్మెన్ అనంగారి భాస్కర్ అన్నారు. ట్యూషన్ సెంటర్లలో కేవలం చదువు మాత్రమే కాకుండా మానవీయ విలువలు, మంచితనం, ఆటపాటలు, మానసిక ఉత్తేజాన్ని కలిగించే అంశాల్లో శిక్షణ ఫన్నీ గేమ్స్ వంటివి ఉంటాయని భాస్కర్ తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:3): గుర్జుం పల్లి గ్రామానికి చెందిన నర్సింహులు గౌడ్ కూతురు వివాహ వేడుకలలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎదిరా మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు. మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, మండల యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్, తంగెళ్ల పల్లి మాజీ ఎం పి పి తనయుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, ప్రశాంత్, మాజీ ఎం పి టి సి రాములు, మండల బి సి అధ్యక్షుడు నర్సింహులు. మల్కాన శివరామ్ లు గౌడ్, సత్యం ముదిరాజ్, వర్కళ శివరాజ్, చిన్నకుర్వా శేకర్, పద్మరం భాస్కర్ గౌడ్, చందు గౌడ్, జిల్లేడు నవీన్ పటేల్, ఎదిర వెంకటేశం, మద్దూరి బాలయ్య, వీరన్న పెట్ నర్సింహులు, మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బంగారు రామచంద్రయ్య పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 03): గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఇష్టియాక్ అన్సారి తన భార్య నజీర ఖాతూన్(25) తో కలిసి జీవనోపాధి కోసం తన స్వస్థలం నుండి బాలాపూర్ మండలం, వాది ఈ ముస్తఫా ప్రాంతానికి వలస వచ్చి, కూలి పనులు చేసుకుంటూ ఉన్నారు. అతనికి ముగ్గురు కుమారులు. అయితే ఈనెల 2న తెల్లవారుజామున 2:30 గంటలకు తన భార్య, తన 4 నెలల కుమారుడు జిషాన్ తో కలిసి ఇంట్లో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. ఉదయం లేచి చూసిన అన్సారికి తన భార్య కుమారుడు ఇంట్లో కనిపించలేదు. తన భార్య మొబైల్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని ఉంది. వారికోసం చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో అన్సారి పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్లాబ్ వేయడంతో ఆనందంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు

### సొంతింటి కలనెరవేరిందని సంతోషం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 03): ప్రతి పేదవాడికి సొంతింటి కల నేరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది.పేద వానికి సొంతింటి కల నేరవేరనుండడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కళ్లల్లో ఆనందం నెలకొంది. మండలంలోని లేమూరు గ్రామంలో మంచాల శంకరమ్మ నిరుపేద కుటుంబం కావడంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయింది. ప్రభుత్వం విడతల వారిగా బిల్లులు చెల్లిస్తుండడంతో బేస్‌మెంట్‌కు లక్ష, ఇంటి గోడలకు లక్ష రూపాయలు మంజూరు అయ్యాయి. స్లాబ్ పూర్తి కావడంతో కలవేర సమయం ఆసన్నమయిందని లబ్దిదారురాలు శంకరమ్మ సంతోషం వ్యక్తం చేయడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జీ కేఎల్‌ఆర్, కాంగ్రెస్ నాయకులు కోరుపోలు రాణప్రతాప్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పూరిగుడిసెలో ఉండి పక్క ఇళ్లు కావడం చెప్పలేని సంతోషంగా ఉందని అన్నారు. ఆత్మగౌరవంతో బ్రతికేలా సొంత ఇల్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలికారు. కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మూల ఇంద్రారెడ్డి, ఎండి రహీమ్, గూడూరు మధుకర్ రెడ్డి, ఎలుక కరుణాకర్‌రెడ్డి,చిన్నగల్ల రాజభూషణం, కోమటి శ్రీనివాస్, మంచాల యాదయ్య, మంచాల స్వామి,ఫీటర్ తదితరులు పాల్గొన్నారు.